తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

ఆదివారం

28 సెప్టెంబర్ 2025

పేజీలు : 10

Follow :


- చెరువును తలపిస్తున్న నాగర్ కర్నూల్ ఖబ్రస్తాన్
ఆటంకంగా మారినా పట్టించుకోని వైనం
- ధ్వంసం అవుతున్న సమాధులు
- దర్శించుకోవడానికి వీలు లేకుండా బురద, నీరు
- నీటిని నిలువకుండా చేయడంలో నిర్లక్ష్యం
- కాల్వలు పూడ్చుకోపోయినా పట్టించుకోని వైనం
- పవిత్రంగా ఉండాల్సిన ఖబ్రస్థాన్ అపవిత్రం
వక్ఫ్ కమిటీ ఉన్న పర్యవేక్షణ సున్నా..?



## పరిశుభ్రతపై శ్రద్ధ కరువు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ముస్లిం ఖబ్రస్తాన్ వర్షపు నీటితో చెరువును తలపిస్తుంది. వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి నేటికీ చెరువును తలపించే విధంగా వర్షపు నీరు నిలిచి ఉన్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకపక్క దట్టమైన చెట్లు, ముళ్ళపోదలు,మరో పక్క వర్షపు నీరుతో స్మశాన వాటిక బురదమయంగా మారింది.దీంతో సమాధుల ను దర్శించడానికి వెళ్లేవారికి అంత్యక్రియలు జరపడానికి అవరోధంగా ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మృతి చెందిన వారిని సైతం వారి కుటుంబ సభ్యుల సమాధుల వద్ద ఖననం చేయడానికి వీలు లేకుండా వర్షపు నీరు నిల్వ ఉండడంతో వేరే చోటా ఖననం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వక్ఫ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ కార్యాలయం వెనక భాగంలోనే ఈ దుస్థితి ఉందంటే పాలక కమిటీ పనితీరు ఏ తీరులో ఉందో అర్థమవుతుందని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. నిత్యం పక్క కార్యాలయం వద్ద ఉండే వక్ఫ్ కాంప్లెక్స్ ఉద్యోగులు, కమిటీ సభ్యులు పాలకమండలి దృష్టికి తీసుకు వెళ్లడం లేదా అనే ప్రశ్న సర్వత్ర ఉత్పన్నమవుతుంది. దుకాణాలోకి వర్షపు నీరు చేరుతుందని జెసిబితో సుభాష్ చికెన్ సెంటర్ పక్క నగల నీరు వెళ్లే దారి వద్ద జెసిబితో తవ్వి మోటార్ ద్వారా నీటిని ఒక్కరోజు ఎత్తిపోసి తర్వాత అటువైపుకు కమిటీ వారు తిరిగి చూడడం లేదని దుకాణ దారులు వాపోతున్నారు. శాశ్వతంగా ఖబ్రస్తాన్‌లో నీటిని నిలవకుండా చేయాలని దుకాణదారులు కోరుతున్నారు. దీంతోపాటు తమ కుటుంబ సభ్యుల సమాధులు నీటిలో మునిగిపోయి అపవిత్రంగా మారాయని నీటిని నిల్వ ఉండకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని ముస్లింలు కోరుతున్నారు. వక్ఫ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ సంఘం వారు పర్యవేక్షించాల్సి ఉండగా పట్టించుకోవడం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అదే కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్న వ్యక్తి సొంత అక్క చనిపోతే వారి కుటుంబ మిగతా 4లో..

## వికలాంగుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా
- 138 మంది వికలాంగులకు పరికరాల పంపిణీ



**సంగారెడ్డి ప్రతినిధి,సెప్టెంబర్ 27(జనం సాక్షి)** వికలాంగుల సంక్షేమంపై తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ అన్నారు. శనివారం జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ని ఐటిఐ ప్రాంగణంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 138 మంది వికలాంగులకు పరిక రాల పంపిణీ మిగతా 4లో..

## పీసీబీ నివేదికలో వాస్తవాలు లేకుంటే అన్నంత పని చేస్తా

- అరబిందోపై అధికారుల నివేదిక కోసం ఎదురు చూస్తా
- అరబిందోను తగులబెట్టాలనే నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా
- రైతులకు న్యాయం చేయడం కోసం ఎంతకైనా తెగిస్తా
- పీసీబీ అధికారులు నిజాయితీగా నివేదిక ఇవ్వాలి
- రైతులకు అన్యాయం చేస్తున్న అరబిందోపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** అరబిందో ఫార్మా కంపెనీలో కలుషిత జలాల విషయంగా శనివారం తనిఖీలు చేసిన కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు ఇచ్చే నివేదిక కోసం ఎదురు చూస్తానని, వారి నివేదిక చూసిన తర్వాత అరబిందో వ్యవహారంపై ఏం చేయాలో నిర్ణయిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశా రు. అధికారుల తనిఖీల నేపథ్యంలో ఆదివారం అరబిందో ను తగులబెట్టాలని తాను తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నానని చెప్పారు. గతంలో కూడా ఇలాంటి తనిఖీలు జరిగాయని వాటివల్ల ఒరిగిందేమీ లేదని, ఇప్పుడు కూడా అధికారులు ఇచ్చే నివేదికలో వాస్తవాలు లేకపోతే తాను అన్నంత పని చేస్తానని హెచ్చరించారు. మండల పరిధిలోని పోలేపల్లి ఫార్మా సెజ్‌లోని అరబిందో ఫార్మా కంపెనీలోని కలుషిత జలాలను సమీపంలోని ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి మళ్లిస్తుండటంతో ఆ చెరువులోని చేపలు చనిపోతున్నాయని, ఈ నీటి కారణంగా రైతుల పొలాల్లో పంటలు కూడ దెబ్బతింటున్నాయని గతంలో అధికారులతో పాటు అసెంబ్లీలోనూ ఫిర్యాదు చేసిన, శుక్రవారం అరబిందో నుంచి కలుషిత జలాలను మళ్లీ చెరువులోకి మళ్లించడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే హెచ్చరించిన మేరకు పీసీబీ అధికారులు ఆదివారం హుటాహుటిన సెజ్ కు వచ్చి అరబిందో ఫార్మాలో తనిఖీలు నిర్వహించడం తో పాటుగా కలుషిత జలాలను మళ్లించిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. తాము తనిఖీలలో గుర్తించిన అంశాలపై నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని చెప్పారు. శనివారం మీడియాకు పంపిన ప్రకటనలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ అంశంపై స్పందిస్తూ తాను మిగతా 4లో..

## పర్యాటక రంగంలో పేట జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 27(జనం సాక్షి):** పర్యాటక రంగంలో నారాయణ పేట జిల్లాను అగ్రగామిగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లాలోని కృష్ణా మండలంలోని మూడ్ మల్ గ్రామం వద్ద గల బృహత్ శిలాయుగ నిలువు రాళ్ళ కట్టడములు దేశంలోనే అతి పెద్దవని, ఈ బృహత్ శిలా యుగ కట్టడాలు 3 వేల సంవత్సరాల పూర్వం నిర్మించినవని అన్నారు. ఈ మూడ్ మల్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంత ంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ముడు మల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబి తాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని అన్నారు. నిలువు రాళ్లకు యునెస్కో శాశ్వత గుర్తింపు లభిస్తే మిగతా 3లో..

## పేట ఎస్పీగా జి.వినీత్

- యోగేష్ గౌతం హైద్రాబాద్‌కు బదిలీ



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 27(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బదిలీఅయ్యారు. ఆయన స్థానంలో ఎస్పీగా జి.వినీత్‌ను ప్రభు త్వం నియమిం చింది. ప్రభుత్వం 23మంది ఐపీ ఎస్ అధికారులను బదిలీ చేస్తూ శు క్రవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిం ది. ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను సైబరాబాద్ కమిషన రేట్ పరిధిలోని రాజేంద్రనగర్ డీసీపీగా బదిలీ చేశారు. జిల్లా నూతన ఎస్పీగా జీ. వినీత్ నియమితులయ్యారు.



## జూనియర్ కాలేజీలో మెగా పేరెంట్స్ డే

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్‌లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ శ్రీ మోజస్ కళాశా లలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతులు గురించి వివరించారు. విద్యా ర్థుల తల్లిదండ్రుల నుంచి కూడా సూచనలు సలహాలు ఏమైనా సందేహాలు ఉంటే తెలుసుకొని ఇంకా కళాశాలను డెవల ప్మెంట్ చేస్తామని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ సమావేశంలో కళాశాల బోధన సిబ్బంది బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(జనం సాక్షి):** నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ చొరవతో దుల్ పేట విధి చౌడేశ్వరి మందిర్, ఈశ్వర్ మందిర్ దగ్గర రెండు చోట్ల శనివారం స్పీడ్ బ్రేకర్ లను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నందు నామాజీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్స్ లేకపో వడం వల్ల అనేక ప్రమాదాలు జరిగాయని అన్నారు. ఉమాకాంత్, అర్జున్,చేతన్,కాంట్రాక్టర్ వడ్డే శ్రీని వాస్ పాల్గొన్నారు.

## ఉచిత వేరుశెనగ విత్తనాల పంపిణీ

**- హాజరైన పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి**

**ఉర్కొండ సెప్టెంబర్ 27, (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పిఏసిఎస్ గోదాం ప్రాంగణంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు విసిసీ ఉరుకొండ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారిచే ఉరుకొండ మండల రైతులకు సబ్సిడీ వేరుశన విత్తన పంపిణీ ప్రారంభించారు. పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి దీప్తి, పిఏసిఎస్ సీఈవో వెంకట్ రెడ్డి, ఎస్సై కృష్ణదేవ, శ్రీఆంజనేయ స్వామి పాలకమండలి చైర్మన్ నా రెడ్డి సత్యనారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్,పిఏసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులు ప్రజల మన్ననలు పొందాలి

**డీఎస్పీ ఎన్ లింగయ్య**



**కృష్ణ, సెప్టెంబర్ 27(జనం సాక్షి):**
పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైందని విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు ప్రజల మన్ననలు పొందుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా డిఎస్పి నల్లపు లింగయ్య శనివారం రోజు కృష్ణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించారు. ముందుగా మక్తల్ సీఐ రాం లాల్, ఎస్సై నవీద్, డిఎస్పికి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఎస్పి ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిశు భ్రంగా ఉంచుకోవాలని అధికారులకు తెలిపారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులు, పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు, సిబ్బంది పనితీరు మొదలైన వాటినీ పరిశీలించారు.కృష్ణ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరితో ప్రత్యేకంగా మాట్లాడిన డిఎస్పీ ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా మరింత కృషి చేయాలని అన్నారు. పిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. చట్ట ప్రకారం సమయానికి కేసుల పరిష్కారం ప్రజలకు మెరుగైన సేవలందించడం లో కృషి చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణలో నూతన పద్ధతులు అవలంబించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ యూనిఫామ్ నిట్ టర్నోవర్ ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే ఎస్పీ దృష్టిలో ఉంచి వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై నవీద్, పోలీసు సిబంది పాల్గొన్నారు.

## మూడున్నర తులాల వెండి, తులం బంగారం చోరీ



**మక్తల్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని మహలక్ష్మి బంగారు దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బంగారు షాపు పక్కనే ఉన్నదుకాణం గోడను తొలగించి బంగారం షాపులోకి జొరపడి షాపులోనే తిజోరిని కట్ చేసి అందులో ఉన్న మూడున్నర తులాల వెండి, తులం బంగారు గుర్తుతెలియని దుండగలు పట్టుకెళ్లారు. పక్కనే ఉన్నఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లోనూ మూడు వేల ఐదు వందల రూపాయలు చోరీకి గురి అయింది. రెండు షాపుల్లోనూ సీసీ టీవీ ఫుటేజ్ హార్డ డిస్కును దొంగలు పట్టుకెళ్లారు. స్థానిక ఎస్సై వై .భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు.

## గోడపై కప్పు కూలి బాలుడు మృతి

**మక్తల్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** గోడపై కప్పు కూలి పదేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సురేష్ జమునల కుమా రుడు ఆదిత్య ఇంటి పక్కనే ఉన్న పాడుబడిన మట్టి మిద్దెల్లోకి వెళ్లి ఆడుకుంటుండగా ఉన్నట్టుండి గోడ కూలి మిద్దె కూలిపోవడంతో బాలుడు పై పడి గాయాల పాలయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు బాలుడిని మక్తల్ ఆస్పత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అప్పటివరకు ఆడుకుంటూ ఉన్న బాలుడు ప్రమాదవశాత్తు మిద్దె కూలి మృతి చెందడంతో అనుగొండ గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తడిసి ముద్దైన మట్టి మిద్దె కూలిందని స్థానికులు చెబుతున్నారు.



## బీసీ రిజర్వేషన్లు దేశ చరిత్రలోనే తలమానికం

**- అడ్డుకుంటే బీజేపీ, బిఆర్ఎస్‌లకు గుణపాఠం తప్పదు**
**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 27 జనంసాక్షి**
దేశ చరిత్రలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం అభినందనీయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే కాక తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు పేద ప్రజల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జో డో యాత్ర సందర్భంగా కాశీ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర ద్వారా దేశంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అడుగు అడుగున ప్రజలతో మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లాల్లో వివిధ బిసి కుల సంఘాల నాయకులు ఐక్యమత్యంతో ఉండాలని కొంతమంది దుర్మార్గులు చేస్తున్న కుట్రలు కుతంత్రాలను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ పెబ్బేరు గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యుగేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సత్య శిలా రెడ్డి,పెబ్బేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, వనపర్తి పట్టణ మాజీకౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎంజెఆర్ ఆర్థికసాయం

**ఉర్కొండ సెప్టెంబర్ 27, (జనం సాక్షి)**
మండలంలోని ఇప్పాపహాడ్ గ్రామానికి చెందిన బుద్దుల బుచ్చమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. బిజెపి నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం 5000/-రూపాయలు బిజెపి కార్యకర్తల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నారాయణ సుందర్ రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కానుగుల బుచ్చయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు దుబ్బ రాములు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాములు, కొండ రమేష్ ,కరుణా కర్ రెడ్డి, పెద్దిరాజు ,రాజు, శీను ,జంగయ్య ,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరం తప్ప బయటకి రాకూడదు

**గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 27(జనం సాక్షి)**
జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్ర మత్తంగా ఉండాలని, అత్య వసరం ఉంటే తప్ప బయటకు రాకూడదని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నుండి జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి నష్టం జరగ కుండా అధికారులను అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అనుకుంటేనే తప్ప ఇండ్ల నుండి బయటకు రాకూడదని ప్రజలకు సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉండాల న్నారు. రాబోయే రెండు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, జిల్లా పరిధిలో వర్షం కారణంగా ఏర్పడే పరిస్థితు లను దృష్టిలో



ఉంచుకుని అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండా లని, ఎలాంటి ప్రమాదాలు సంభవించకుం డా ముందస్తు చర్యలు చేపట్టా లని కలెక్టర్ ఆదేశించారు. అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించవల సిన ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయాలు, చెరువులు, ట్యాంకులు, శిథిలమైన ఇళ్ళు వద్ద ప్రజలకు ఏవైనా సమస్యలను ఉంటే పరిశీలిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నది ప్రవాహక ప్రాంతాల్లో చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నదులు,చెరువులు ప్రవహించే ప్రాంతా లలో ప్రజల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని,విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వేలాడు తున్న విద్యుత్ వైర్లను గమనిస్తూ, ప్రాణనష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను గమనిస్తూ ఉండాలని ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. అత్యవసర పరిస్థితులలో తక్షణమే స్పందించడానికి ప్రధా న కార్యాలయంలో అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, సంబంధిత అధికారుల oదరూ సమన్వయంతో పని చేస్తూ, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## దేశానికే ఆదర్శం బతుకమ్మ సంబరాలు



**నారాయణపేట సెప్టెంబర్ 27(జనం సాక్షి):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమైన బతుకమ్మ పండుగ దేశానికే ఆదర్శమని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ అన్నారు. సాయి హనుమాన్ కాలనీలోని ఆడపడుచులు తెలంగాణ గీతాలపై ఆటపాటలతో గౌరిమాతను రూపొందించి రంగు రంగుల అడవి పూవ్వులను అమర్చి బొడ్డెమ్మలు కోలాట విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి అనంతరం మహిళలకు కుంకుమ గాజులు రవికెలు పంపిణి చేసి అన్నదానం నిర్వహించారు. ఈకార్య క్రమంలో శ్యామల అన్నపూర్ణ బాలమణి విజయలక్ష్మి శ్రావణి స్వాతి మాధవి తేజస్విని ప్రసన్న రజిత విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట వరలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 27 జనం సాక్షి**
వనపర్తి పట్టణం ఆరో వార్డుకు చెందిన పుట్ట ఆంజనేయులు భార్య పుట్ట వరలక్ష్మి మరణించిన విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వరలక్ష్మి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. వరలక్ష్మి లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, నందిమల్ల రాము, గౌనికాడి తిరుపతయ్య, జక్కుల నాగరాజు మేస్త్రి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ఖరారు

**- ఎంపీడీవో రఫిక్ ఉన్నిసాబేగం**




**కొల్చారం, జనం సాక్షి :** కొల్చారం మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ఖరారు చేసినట్లు ఎంపీడీవో రఫిక్ ఉన్నిసాబేగం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 21 గ్రామపంచాయతీల పరిధిలోని సర్పంచులు, ఒక 192 వార్డు సభ్యుల రిజర్వేషన్ అన్ని పార్టీల సమక్షంలో నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ రిజర్వేషన్ ఖరారు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

## మాగనూర్ ఎంపిపి,జెడ్పీటీసీ రిజర్వేషన్లు ఖరారు

**మాగనూర్ సెప్టెంబర్ 27 (జనం సాక్షి) :** మా గనూర్ మండలం ఎంపిపి, జెడ్పిటిసిల రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేసారు. మాగనూర్ ఎంపీపీ స్థానము బీసీ జనరల్ అలాగే మాగనూరు జెడ్పిటిసి స్థానము బీసీ మహిళగా రిజర్వేషన్ ఖరారైనట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. అయితే 2019లో ఎంపిపి స్థానం ఎస్సీ మహిళా,జెడ్పీటీసీ స్థానం ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ కాగా ఈ సారి ఎంపిపి స్థానం బిసి జనరల్ కు జెడ్పీటీసీ బిసి మహిళకు రిజర్వ్ అయ్యాయి. ఎంపిపి ,జెడ్పీటీసీ రెండు స్థానాలు బిసిలకు రిజర్వ్ కావడంతో ఆ పదవులను ఆశించిన అగ్రవర్ణ నాయకుల ఆశలపై రిజర్వేషన్లు నీళ్ళు చల్లినట్లు అయింది.

## పెంపుడు కుక్కలకు టీకాలు ఇప్పించండి

**- మండల పశువైద్యాధికారి శివరాజ్**

**మిడ్జిల్ సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**
రేబిస్ వ్యాధి నివారణకు పెంపుడు కుక్కలకు ప్రతి ఒక్కరు టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి శివరాజ్ తెలిపారు. సెప్టెంబర్ 28న ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని పశు వైద్య శాలలో ఆదివారం రోజు ఉచిత రేబిస్ టీకాలను ఇవ్వడం జరుగుతుంది. కావున మండలంలో కుక్కలను పెంచుకునే ప్రతి ఒక్కరూ తమ పెంపుడు కుక్కలను ఇక్కడకు తీసుకువచ్చి టీకాలు వేయించి రేబిస్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# స్వచ్ఛమైన జర్నలిజానికి నాంది పలకండి

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**
**- టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం చేసిన వనపర్తి శాసనసభ్యులు**

**వనపర్తి టౌన్ సెప్టెంబర్27 జనంసాక్షి**
స్వచ్ఛమైన జర్నలిజానికి నాంది పలకాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) వనపర్తి జిల్లా నూతన అధ్యక్షుడు డి మాధవరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శాలువా లతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు నా కొండ యాదవ్,కమల్ రెహ్మాన్, సహాయ కార్యదర్శి చిన్న రాజు, కోశాధికారి మన్యం, జిల్లా కమిటీ సభ్యులు రమేష్,బాలరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చీర్ల ఆంజనేయులు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రాజ్, కోశాధికారి అరుణ్, సంయుక్త కార్యదర్శి ఈశ్వర్ సాగర్, ప్రచార కార్యదర్శి ముంత రవి, అలీమ్, ఫారుక్ పటేల్, ముక్తార్, విష్ణు, చంద్రమౌళి, మన్యం, జియా, నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాచా హరీష్ కుమార్,విజయ్, పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్, ఉపాధ్యక్షులు మహేష్ సింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగంలో పేట జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

మాత్రం ప్రపంచస్థా యిలో ప్రత్యేక స్థానం వీటికి దక్కుతుందన్నారు. అప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వీటికి ప్రాధాన్యం ఉంటుందని, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని అన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటా మని, పర్యాటక, చారిత్రక, పరిశోధన కేం ద్రంగా తీర్చిదిద్దుతామని వివరించారు. గత మార్చిలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిలువు రాళ్ళను పరిశీలించారని, ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా తీర్చిదిద్దేందుకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ నుంచి వచ్చిన డా. ప్రవీణ్ రాజ్ మూడ్ మల్ నిలువు రాళ్ళ విశిష్టత ను, నిలువు రాళ్ళ వరసలను ప్రాచీన కాలంలో కాల గణనానికి ఉపయోగించి ఉంటారని, ఇక్కడ నక్షత్ర సప్తర్షి మండలం, సింహరాశి, ధ్రువ నక్షత్రం కనిపిస్తాయని, ఈ ఆధారాలు ప్రాచీన మాన వుల ఖగోళ శాస్త్ర జ్ఞానాన్ని సూచిస్తాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.
అనం తరం ప్రపంచ పర్యాటక దినో త్సవం సందర్భంగా ఇటీ వల పాఠశాల కళాశాల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రశంసా పత్రాల ను అందజేశారు. కార్యక్రమ ప్రారంభంలో మక్తల్ కు చెంది న ఆద్య కళ నాట్య మండలి నేతృత్వంలో చిన్నారులు చేసిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టు కోగా నృత్యం ప్రదర్శించిన చిన్నారులను కలెక్టర్ శాలువా తో సత్కరించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన డిపిఆర్ఓ,టూరిజం శాఖ అధికారి ఎం.ఏ. రషీద్ ను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచి త్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో జయసుధ, , బీసీ సంక్షే మ శాఖ అధికారి ఖలీల్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పీసీబీ నివేదికలో వాస్తవాలు లేకుంటే అన్నంత పని చేస్తా

కోరిన విధంగా పీసీబీ అధి కారులు చర్యలు తీసుకోవడంలో భాగంగా తనిఖీలు చేసిన పీసీబీ అధికారులు ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజాయితీగా తమ నివేదికను ఇవ్వాలని అనిరుధ్ రెడ్డి కోరారు. తనికీలు నిర్వహించిన పీసీబీ అధికారుల్లో జాయింట్ చీఫ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, పీసీబీ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, పీసీబీ ఏఇ, అధికారులు ఉన్నారు.

## పరిశుభ్రతపై శ్రద్ధ కరువు



సభ్యుల పక్కన ఖననం చేయాల్సి ఉండగా నీరులేని వేరేచోట విధి లేని పరిస్థితులలో అంత్యక్రియలు చేయాల్సి వచ్చిందని తెలిసింది. ఖబ్రస్తాన్ ప్రాంగణంలో వర్షపునీరు నిలుస్తుండడంతో వర్షాకాలం తో పాటు ఆ తర్వాత కూడా ఆ ప్రాంతాలలో సమాధులను తవ్వడానికి వీలు లేకుండా నీటి ఊట వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ వారు చొరవ చూపి ఖబ్రస్తాన్ లో నీరు నిలవకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వికలాంగుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

కార్యక్రమం నిర్వహించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్యాలు ముఖ్య అతిథులు హాజరై పరిక రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 16 మంది వికలాంగులకు బ్యాటరీతో నడిచే సైకిళ్లు 36 మంది వికలాంగులకు ట్రై సైకిల్ లు, 35 మంది వికలాంగులకు వీల్ చైర్లు, 15 మంది వికలాంగులకు మీడియం సైజ్ కుర్చీలు, 15 మందికి లార్జ్ సైజ్ కుర్చీలు, 11 మంది వినికిడి లోపం ఉన్నవారికి హియరింగ్ బర్డ్స్, పదిమంది అందులకు బ్లైండ్ వాకింగ్ స్టిక్‌లో పంపిణీ చేశారు. వికలాంగులు తమ అవిటితనాన్ని చూసి ఆందోళన చెట్నవద్దని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో రాణించాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలితకుమారి అధికారులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 8 గొర్రె పిల్లలు మృతి

**నంగునూరు,సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**
నంగునూరు మండలం కొండంరాజుపల్లి గ్రామంలో కుక్కల దాడిలో ఎనిమిది గొర్రె పిల్లలు మృతి. బాధితులు కర్రే యాదయ్య, అందించిన సమాచారం ప్రకారం .. రోజువారి మాదిరిగానే గొర్రె పిల్లలను గ్రామానికి సమీపంలోని వ్యవసాయ పొలాల్లో చెట్టు దగ్గర ఇనుప గ్రిల్‌లో ఉంచి, గొర్రెలను మేతకు తీసుకెళ్లేవారమని తెలిపారు.దాదాపు పది కుక్కలు వచ్చి ఇనుప గ్రిల్‌లో ఉన్న గొర్రె పిల్లలను పెగులు బయటకు వచ్చే విధంగా కుక్కలు దాడి చెయడం జరిగింది కావున బాదితుడు మాట్లాడుతూ ఆరుగాలం ఎండనకా వానఅనకా పోలల్లో గుట్టల చుట్టూ తిరుగుతూ కస్తే కుక్కల పాలు కావడంతో తీవ్ర నష్టం జరిగింది అని తెలిపారు కాబట్టి ప్రభుత్వం అందుకోవాలని కోరారు.



# దారి తప్పుతున్న బతుకమ్మ పండుగ

- అర్థం లేని పాటలు డీజే సాంగ్స్‌తో డాన్సులు
- ఆధునికత పేరుతో పండుగల సంస్కృతి, సాంప్రదాయాలకు విఘాథం
- ప్రభుత్వాలు పాశ్చాత్య సంప్రదాయాలను పొగడల ను ప్రోత్సహించడం దురదృష్టకరం

**నంగునూర్,సెప్టెంబర్ 27 (జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్రంలో పురాతన కాలం నుండి ఎంతో ఆదరణ ఉన్నటువంటి ఆడపడుచులకు, మహిళలు ఎంతో అనుబంధంగా ఉన్నటువంటి పండుగ బతుకమ్మ ప్రకృతిలో దొరికే తీరొక్క పువ్వుల తోటి బతుకమ్మను పేర్చి ఎంతో మధురమైన విన సంపు గా ఉండే బతుకమ్మ పాటలతో, భక్తిశ్రద్ధలతో గౌరమ్మకు పూజిస్తూ ఆడపడుచులు గంటల తరబడి భక్తిశ్రద్ధలతో గౌరమ్మకు పూజిస్తూ ఆడపడుచులు, మహిళలు కలిసిమెలిసి గంటల తరబడి బతుకమ్మ ఆడేవారు. నేటి కాలంలో బతుకమ్మ పండుగ రూపు రేఖలు మారిపోతున్నాయో ముఖ్యంగా పాటలు, సంబరాల విషయంలో,సంబరాల విషయంలో వస్తున్న మార్పుల గురించి ఆలోచించాల్సిన అవ సరం ఎంతైనా ఉంది. బతుక మ్మ అనేది ఒక పండుగ మాత్రమే కాదు తెలంగాణ సంస్కృతికి, ప్రకృతికి మహిళలకు ఎంతో అవినాభావ సంబంధం ఉంది.





**అర్థం లేని పాటలు, డిజె డాన్సులు :** కాలక్రమేణ బతుకమ్మ పండుగలలో కొన్ని మార్పులు వచ్చాయి. ముఖ్యంగా పాటలు, డాన్సుల, విషయంలో చాలామందిని ఆలోచింపజేస్తా ఉన్నాయి. సాంప్రదాయ బతుకమ్మ పాటల ప్రకృతిని, కుటుంబాల అనుబంధాలను విలువలు కాపాడుతాయి విలువలను కాపాడతాయి. ఆనాటి సాంప్రదాయాలు,భావోద్వేగాలను కలిగిస్తాయి. ఉదాహరణకి "ఏమేమి పువ్వంపునే గౌరమ్మ" అనే పాట ప్రకృతిని ఆరాధిస్తాయి.

**ఆధునికతతో వచ్చే నష్టాలు**
ఆధునికత పేరుతో మన సంస్కృతిని మనం ఎలా నాశనం చేసుకుంటున్నామో నేటి బతుకమ్మ పండుగ ఒక ఉదాహరణ సాంప్ర దాయాన్ని విస్మరించి పాత్యసాంప్రదాయాన్ని విస్మరించి పాచ్యత్య పొగడలకు అనుకరి ంచడం వల్ల బతుకమ్మ పండుగ అసలైన అర్థాన్ని కోల్పోతుంది. బతుకమ్మ అంటే ప్రకృతిని బతుకమ్మ అంటే ప్రకృతిని, మహిళలను గౌరవించడం, తెలంగాణ జీవన విధానాన్ని గుర్తుచేసుకోవడం కానీ నేడు డీజే డాన్సులతోడాన్సులతో అర్థం లేని పాటలతో, అర్థం లేని పాటలతో తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు మాయమైపోతున్నాయి.

**నేటి ప్రభుత్వాలు చేస్తున్న నిర్లక్ష్యం ఒక కారణం**
నేడు ప్రభుత్వాలు సంస్కృతి సంప్రదాయం కాపాడడంలో దృష్టి సారించకపోవడం, ఆధ్యాత్మిక చింతనలు, లాంటి ప్రోగ్రామ్స్ కండక్ట్ చేయకపోవడం, కవులను కళాకారులను ప్రోత్సహించకపో వడం, యువత చెడు వ్యసనాలకు బానిసవుతున్న పట్టించుకోకపోవడం



దురదృష్టకరం పాశ్చర్య పొగడలకు సను పాశ్చర్య పొగడలకు సాను కూలంగా ఉండడం రాజకీయ నాయకులే డీజే లు,సౌండ్ సిస్టం లాంటి ఏర్పాటు చేయడం వాళ్ళ నేటి పాశ్చాత్య పొగడలను ప్రోత్సహించిన వాళ్ళ అవుతున్నారు.

# ప్రజల సొమ్ము కందకం పాలు.. ప్రజలేమో రోగాల పాలు

- కందకంలో పాలకుల నిర్లక్ష్యంతో ఆగిపోయిన సమీకృత కూరగాయల మార్కెట్
- పిచ్చి మొక్కలతో, వర్షం, మురుగు నీళ్లతో కంపు
- పట్టించుకోని యంత్రాంగం
- అఖిలపక్ష ఐక్యవేదిక ఆగ్రహం



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 27 జనం సాక్షి**
వనపర్తి పట్టణం 10, 21వ వార్డు మధ్యలో ఆగిపోయిన సమీకృత కూరగాయల మార్కెట్ పరి శీలించిన ఐక్యవేదిక సభ్యులు. ఈ సంద ర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు డా. సతీష్ యాదవ్ మాట్లా డుతూ గత ప్రభుత్వంలో 21వ వార్డులో ఎంతో అట్టహాసంగా ప్రారంభి ంచిన ఈ అభివృద్ధి పనులు కొంత పూర్తి చేశారు. మిగతాది ఆసంపూర్తిగా ఉండి, పిచ్చి మొక్కలు మొలవడంతో ప్రజలు రోగాల బారి న పడుతున్నారని, నిర్మాణంలో ఉన్న ఐరన్ కడ్డీలను దొంగలు దొంగలిస్తున్నారని, ప్రజల సొమ్ము దొంగలు, కాంట్రాక్టర్లు దోచుకుపో తున్నారని, రాత్రి అయితే అసాంఘిక కార్యక్ర మాలకు అడ్డాగా మారింది. అంతేకాక ఈ నిర్మాణం పూర్తయితే రోడ్లపై ఉన్న కూరగా యల మార్కెట్ మొత్తాన్ని అక్కడ ఏర్పాటు చేస్తారని ఆశించిన ప్రజలు అవి ఆగిపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు అయిందని, ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కూడా వాటిని పట్టించుకోకపోవ డంతో అక్కడ పిచ్చి మొక్కలు మొలకెత్తి పాములు, తేళ్లు ఇళ్లల్లోకి వస్తున్నాయని అలాగే కందకంలో నీరు నిలిచి ప్రజలు రోగాల పాలు అవుతున్నారని గెలిచిన ప్రజా ప్రతినిధులు కనీసం పిచ్చి మొక్కలు కూడా తీపియలేకపోతున్నారని ప్రజలు వాపోతు న్నారు. ఏ పని కూడా చేయలేని దద్దమ్మలకు రాబోవు ఎలక్షన్లలో మళ్ళీ ఓటు వేస్తారా? ఇది కాంట్రాక్టర్ తప్పా? ప్రభుత్వం తప్పా? వార్డు ప్రజలు గెలిపించుకున్న కౌన్సిలర్ అధి నాయకుడి వెంట జిల్లా మొత్తం తిరుగుతాడు కాంట్రాక్టులు చేస్తాడు, కానీ తన వార్డు లో ఉండే సమస్యలను మాత్రం కన్నెత్తి చూడడు. వార్డు ప్రజలు ఫోన్ చేసిన స్పందించడు. ప్రజల బాగోగులు చూడని సన్నాసులను ఓడించాలని సతీష్ యాదవ్ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, రామస్వామి, కురుమూర్తి, శివ కుమార్, కృష్ణయ్య, నాగరాజు పాల్గొన్నారు.

విపత్కర పరిస్థితుల్లో

# ముందు నిలిచిన చేర్యాల పోలీసులు

## సీఐ శ్రీను, ఎస్ఐ నవీన్ ఆద్వర్యంలో శ్రమించిన పోలీస్ బృందం



**చేర్యాల సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా విపత్కర పరిస్థితుల్లోనూ పోలీసులు నిరాటంకంగా, నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ,ప్రజలకు సేవ చేయడానికి, చట్టాన్ని అమలు చేయడానికి, నేరాలను నివారించడానికి, శాంతిభద్రతలను కాపాడటానికి, రాజకీయ పరంగా ఎన్ని వత్తిడులు ఉన్న పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేయడానికే సిద్దంగా ఉంటారు. కానీ అత్యవసర పరిస్థితులు, పండుగలు, ప్రమాదలు, వరదలు వచినప్పుడు పగలు, రాత్రి తేడా లేకుండా విధులు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తుంటారు. అలాంటి సంఘటనే చేర్యాల పట్టణంలో జరిగింది. రాత్రి కురిసిన భారీ వర్షానికి చేర్యాల పట్టణం సగా భాగం నీటిలో మునిగిపోయే ప్రమాదం నుండి చేర్యాల సీఐ ఎల్. శ్రీను, ఎస్ఐ వేముల నవీన్ ఆద్వర్యంలో ఉదయం నుంచే ఏర్పాట్లలో పోలీసుల బృందం నిమగ్నమ య్యారు. చేర్యాల చెరువు నుండి బయటకు వస్తున్న భారీ వరదకు, రాత్రి కురిసిన వర్షపు నీరు ఒక్కసారిగా చేర్యాల పట్టణాన్ని చుట్టుముట్టాయి. వరద నీరు భారీగా నిలిచిపోవడంతో ఉదయం నుండి సిద్ధిపేట-జనగాం ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వెంటనే స్పందించిన సీఐ శ్రీను బృందం ఉదయం నుంచే నిర్విరామంగా విధులు నిర్వహించి రహదారులపై నిలిచిపోయిన నీటిని పలు పార్టీల నాయకులు, యువకులతో కలిసి జేసీబీ సహాయంతో ప్రజలకు ఎలాంటి నష్టం జరుగకుండా కంధకాలు తీసి చెరువు వైపు మళ్లించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కనీసం పచ్చి మంచినీళ్ళు ముట్టకుండ పనిచేసిన సీఐ శ్రీను బృందాన్ని పట్టణ ప్రజలతోపాటు, మండల ప్రజలు, నాయకులు శభాష్ పోలీస్ అంటున్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, కాంగ్రెస్ మండల నాయకులు మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, ఏఎంసీ డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ, రాగుల శ్రీనివాస్ రెడ్డి, శేవల్ల రాజయ్య, వెలుగల మల్లేశం, సూర రాజు, పోలీస్ బృందం, తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం

## - మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్



**మెదక్, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** వరద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. ఇటీవల మెదక్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల వరదల్లో కొట్టుకుపోయిన హవేలి ఘనపూర్ మండలానికి చెందిన ఇద్దరు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ 5 లక్షల చొప్పున మొత్తం రూ 10లక్షల చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పంటలు నష్టంతో పాటు ఇతర ఆస్తి నష్టాలపై అధికారులు అంచనా వేశారన్నారు. భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి తెగిపోయిన రాంపూర్ రోడ్డు రాకపోకలు బంద్



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 27 :** గత రాత్రి కురిసిన భారీ వర్షానికి రాంపూర్ – నర్సయపల్లి గ్రామాల మధ్య రాంపూర్ చెరువు మాత్తడి ప్రవహిస్తుండటంతో రహదారిమీదుగా మళ్లీ రాకపోకలు బంద్ చేశారు. అంతే కాకుండా రహదారి మధ్యలోకి తెగిపోయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇదే పరిస్థితి నెలకొంది. కొద్ది రోజుల పాటు గ్రామ ప్రజలతో పాటు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలానే ఇంకా భారీ వర్షాలు కురిస్తే రాంపూర్ గ్రామ ఎస్సి కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకుపోయే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం రాంపూర్ గ్రామ చెరువు పొంగి ప్రవహిస్తుంది దీంతో రాంపూర్ గ్రామ ప్రజలు పండుగల వేళ ఎటూ వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ రహదారిపై వంతెన నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలని గ్రామ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రణాళికాబద్ధంగా పటాన్చెరు డివిజన్ అభివృద్ధి

## - పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు సెప్టెంబర్ 27(జనంసాక్షి)** ప్రభుత్వ సహకారం.. ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, సీతారామపురం కాలనీ, శాంతినగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ కాలనీలలో రెండు కోట్ల 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బీటి రోడ్డు, వరద నీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిపాల్ రెడ్డిని పరామర్శించిన దుబ్బాక ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి



**తూప్రాన్ సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** రాష్ట్ర సర్పంచు ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి గారి మాతృమూర్తి చనిపోవడం వలన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి మైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల కేంద్రమైన మనోహరాబాద్ లో గల ఆయన ఇంటికి వెళ్లి వెళ్ అమ్మగారి చిత్రపటానికి నివాళులర్పించినారు మహిపాల్ రెడ్డి గారిని పరమర్శించినారు .

# న్యాల్‌కల్‌లో పారిశుద్ధ్య చర్యలు

**న్యాల్ కల్, సెప్టెంబర్ 27, (జనం సాక్షి) :** విజయదశమి నవరాత్రి ఉత్సవాలు, విజయదశమి పర్వదినం, పాతిక రోజులకు పైగా కురుస్తున్న వర్షాలతో గ్రామంలో పేరుకుపోయిన చెత్తా, చెదారం, గడ్డి, లోపించిన పారిశుధ్యంపై పంచాయతీ అధికారులు దృష్టి సారించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి గూడెం శ్రీనివాస్ ఆదేశం మేరకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పారిశుధ్యం పై దృష్టి సారించారు. గ్రామంలోని శ్రీ భవానీ మందిరం, శ్రీ రామలింగేశ్వర ఆలయం, ప్రధాన వీధులు, జనసంచార ప్రదేశాలు, ఆర్టీసీ ప్రాంగణం, తదితర ప్రదేశాల్లో పేరుకుపోయిన గడ్డిని తొలగించేందుకు రసాయనాలతో పిచికారి వేయించారు. గ్రామంలోని వివిధ కాలనీలో వీరి దీపాలను ఏర్పాటు చేశారు.



# సంగారెడ్డి జిల్లాలో మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల

## జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి యస్. నవీన్ చంద్ర



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27( జనం సాక్షి)**
ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్, ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 2025-27 మద్యం పాలసీకి సంబంధించి సంగారెడ్డి జిల్లాలో మొత్తం 101 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి యస్. నవీన్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి స్టేషన్ పరిధిలో 24, పటన్చెరు 35, జహీరాబాద్ 16, నారాయణఖేడ్ 13, అందోల్ 13, మొత్తం 101 మద్యం దుకాణాలలో రెండు ఎస్.టి., 13 ఎస్.సి., 9 గౌడ కులస్తులకు రిజర్వేషన్ కల్పించబడం జరిగిందని ఆయన వివరిం చారు. ఈ కేటాయింపులను జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రా తీయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు జరుగుతుందని. ఆసక్తిగల అభ్యర్థులు సంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కార్యాలయం లేదా నాంపల్లి లోని కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయంలో పని దినములలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఈ దరఖాస్తులకు అక్టోబర్ 23న ఉదయం 11 గంటలకు పోతిరెడ్డిపల్లి లోని జె.ఎన్.ఆర్. గార్డెన్, ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా కార్యక్రమం నిర్వహించబడనుందన్నారు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయదలచిన దరఖాస్తుదారులు రూ.3 లక్షల డిమాండ్ డ్రాఫ్ట్ ను " డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్, సంగారెడ్డి " పేరుమీద సమర్పించాల్సి ఉంటుందని, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్, పాన్ కార్డు ప్రతులు తప్పనిసరిగా జతచేయాలన్నారు. రిజర్వేషన్ కేటగిరీకి దరఖాస్తు చేసే వారు ప్రభుత్వంచే జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం లేదా స్వీయ ధృవీకరణ పత్రం సమర్పించాలని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి యస్. నవీన్ చంద్ర తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా అధికారి 8712658904, జిల్లా సహాయ అధికారి 8712658907, సంగారెడ్డి సిఐ 8712658912, పటన్చెరు, సిఐ 8712658913, జహీరాబాద్ సిఐ 8712658914, నారాయణఖేడ్ సిఐ 8712658915, అందోల్ సిఐ 8712658916 , స్టేషన్‌ల సీఐల ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.


## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**నాగలిగిద్ద సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**
రాయికోడ్ మండల కేంద్రం ఎంకేపల్లి గ్రామానికి చెందిన నాగమ్మ రూ.60 వేలు సీఎం సహాయ నిధి చెక్కును శనివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఓంకార్, గంగయ్య స్వామి,అనంత్, తదితరులు ఉన్నారు.

## కొమ్మూరి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 27 :** చేర్యాల పట్టణానికి చెందిన కాటి పుష్పకు చెక్కును చేర్యాల పార్టీ కార్యాలయంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కును శనివారం అందజేశారు. చేర్యాల పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్, ఏఎంసీ వైస్ చైర్మెన్ కామిడి జీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆడెపు చంద్రయ్య, పాల లక్ష్మీనారాయణ, బందేల మహిపాల్ రెడ్డి, ఎండీ జహీ రోద్దీన్, పోతుగంటి ప్రసాద్, భూమని బాలరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# బతకమ్మ ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియపరచాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురాలు





**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):**
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, ఐ కే పీ, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 3.30 గంటల నుండి రాత్రి వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరిం పజేసింది. బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ, బోనాలు పం డగల ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియపరచాలని, తెలిపారు. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రా ఓగం తరపున కలెక్టర్ రాహుల్ రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలి



## - టిటియు జిల్లా అధ్యక్షులు పి.ప్రసాద్

**సంగారెడ్డి, సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**
ఇన్ సర్వీస్ లోని ఉపాధ్యాయులకు టెట్ నుండి పూర్తిగా మినాయింపు ఇవ్వాలని టి.టి.యు జిల్లా అధ్యక్షులు పి ప్రసాద్ అన్నారు. స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణకు ఐదేళ్లకు మించి సర్వీసు ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్లలో తప్పనిసరిగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుండి రిటైర్డ్ కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ ఒకటో తేదీన ఇచ్చిన తీర్పు 2017 కి ముందు దేశవ్యాప్తంగా నియామకమైన 25 లక్షల మంది టీచర్లపై ప్రభావం చూపుతోందని అన్నారు. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును పునః సమీక్షించాలని కోరారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేసి ఉపాధ్యాయులకు అండగా నిలవాలని టి.టి.యు సంగారెడ్డి జిల్లా పక్షాన కోరుతున్నామన్నారు. ఆగస్టు 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ ను తప్పనిసరి చేస్తూ విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23లో స్పష్టత ఇచ్చే విధంగా చట్టాన్ని సవరించాలని గత 15 సంవత్సరాలుగా ఎన్సీటీఈ మరియు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టం2009 అమలుకు పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ అవసరమని చెప్పలేదని పైగా 2010కి ముందు నియామకమైన వారికి టెట్టు మీనాయింపు ఇచ్చినట్లు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించారని అందుకే సీనియర్ టీచర్లు ఇప్పటివరకు టెట్ పాస్ కావాలనే ఆలోచన చేయలేదని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశంలోని ఉపాధ్యాయులందరికీ ఆందోళన కలిగించే విధంగా ఉన్నందున సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్ష నుండి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని టి.టి.యు తెలంగాణ టీచర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా పక్షాన కోరుతున్నామన్నారు.ఏ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి శెట్టి రవికుమార్, జిల్లా సహధ్యక్షులు శంకర్, బట్టు నర్సింహా రాజు, జిల్లా కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మూడో వార్డులో బంతిపూల పంపిణీ

## - అభినందించిన కాలనీ మహిళలు ప్రజలు

**జోగిపేట, సెప్టెంబర్27(జనంసాక్షి)**
సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా జోగిపేట మున్సిపల్ పట్టణంలోని మల్లన్న కాలనీలోని మూడో వార్డులో శనివారం ఇంటి ంటికి తిరిగి కాలనీ మహిళలకు ఆ వార్డు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జిన్న విజ య్ కుమార్ బంతిపూలను పంపిణీ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి మహిళలకు రెండు రకాలకు చెందిన రెండు కేజీల బంతిపూలను ఇంటింటికి అందించి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజే శారు. ప్రతి ఏడాది మాదిరిగానే సద్దుల బతుకమ్మ పండుగకు బంతిపూలు పంపిణీ చేయడంతో మూడో వార్డు కాలనీ మహిళలు జిన్న విజయ్ కుమార్ ను అభినందించారు. పండుగల ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమ న్నారు. జిన్నా విజయ్ కుమార్ వార్డులో చేప డుతున్న సేవా కార్యక్రమాలు బాగున్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ నాయకుడిగా ఎదగాలని వార్డు ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జిన్న విజయ్ మాట్లాడుతూ వార్డులో సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. పూల పంపిణీలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల కోసం కృషి చేయాలి



**- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 27 జనంసాక్షి**

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయ ంతి వేడుకలను శనివారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాద య్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రజాప్రతినిధులు రాజేంద్రప్రసాద్, బీసి. సంక్షేమ శాఖాధికారి ముజాహిద్దీన్, జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు, సామాజిక వేత్త రాజారాం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

**నిస్వార్థ సేవకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ**

**- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సదాశివపేట సెప్టెంబర్ 27(జనం సాక్షి) :** బడుగు బలహీన వర్గాల కోసం నిస్వార్థంగా సేవ చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పట్టణంలో చేనేత సహకార సంఘం, పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని శనివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింత ఆనంద్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల జనార్ధన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పిల్లోడి విశ్వనాథం, ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి,పలు రాజకీయ పార్టీ నాయకులు,జిల్లా పద్మశాలి సంఘం సభ్యులు, పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.






**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వేడుకలు**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా అధికారులు,ఉద్యోగులు, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా మహిళా శిశు, సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం,సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు పి శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్,కలెక్టరేట్ ఏ. ఓ. సువర్ణ రాజ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

**స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**




**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 27 జనంసాక్షి**

స్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక భూమిక పోసించాడని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అన్నారు. జిల్లా పోలీసుకార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులుర్పించారు. డిసిఆర్బీ డిఎస్పీ, ఉమా మహేశ్వర్ రావు కార్యాలయం ఏఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో**

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** స్వాతంత్ర సమరయోధుడు మరియు తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ నాన్ ముల్కీ ఉద్యమంలో, మరియు తెలంగాణ ఉద్యమం కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో తన మంత్రి పదవిని కూడా రాజీనామా చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర సాధనకు కోసం నాలుగు దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉండి రాష్ట్ర సాధనకు కృషి చేసిన వ్యక్తి అని ఎస్పీ తెలియజేశారు. ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.




**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ**



**మక్తల్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో బాపూజీ జయంతి సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ అని భాజపా సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సి.అశోక్ కుమార్, పోలీస్ చెన్నారెడ్డి, ఎం.నరేష్, గుడిసిరాజు, బాల్ చందర్, సిఆర్పి వాకిటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో బాపూజీ వేడుకలు**



**భూత్పూర్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా తన చివరి క్షణాల వరకు అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ కమిషనర్ నజీబ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



**ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిగా తీసుకోవాలి**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 27( జనం సాక్షి) :** కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమంలో, స్వాతంత్ర ఉద్యమం లో చురుకుగా పాల్గొన్నారని,ఆయనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సంగారెడ్డి జడ్పీ సమా వేశ మందిరంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో**

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి):** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య జిల్లా కలెక్టర్ కె.హైమావతి కలిసి పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద స్థాయికి చేరుకున్న చెరువులు

**నిండుకుండలా తొగర్ పల్లి చెరువు**

**వరద భీభత్సవానికి చెరువు అవతలి వైపు చిక్కుకున్న కుటుంబాలు**

**బోటు సహాయంతో సురక్షిత ప్రాంతానికి తరలింపు**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సంగారెడ్డి, కొండాపూర్ సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొండాపూర్ మండలంలోని మల్కాపూర్, తొగర్ పల్లి చెరువులు నిండుకుండలా మారాయి. తొగరపల్లి చెరువు అవతలి వైపు 9 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వరద ఉధృతి, గాలివానకు విద్యుత్ అంతరాయం ఏర్పడడమే కాకుండా నివాస స్థలాలు నీటిలో మునగడంతో బోటు సహాయంతో 60 మందిని తొగరపల్లికి చేర్చారు. టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల మేరకు సహాయ చర్యలు అధికారులు చేపట్టారు. బోటు సహాయంతో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలోని బాలుర హాస్టల్లో వారికి నివాసం ఏర్పాటు చేశారు. బాధితులు మాట్లాడుతూ వారు రెండు రోజుల నుండి చాలా ఇబ్బందికి భయాందోళనలకు గురైనమని మాకు దయచేసి సురక్షిత ప్రాంతంలో ఇండ్లు మంజూరు చేయాలని అధికారులకు తెలియజేశారు. బాధితుల పట్ల మండల తాసిల్దార్ బి. అశోక్ ఆర్ఐ మల్లం రాజు జిపిఓ విట్టల్ రావ్, పంచాయత్ కార్యదర్శి నరసమ్మ రాత్రి వరకు ఉండి వారికి కావలసిన అవసరతలను అందిస్తూ జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్య సిబ్బందిని పిలిపించి తక్షణ వైద్యం చేయించారు. సంఘటన స్థలంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సునీల్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవి, తదితరులు పాల్గొన్నారు.

# లలిత త్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**- శ్రీ లలిత దేవిగా బంగారు మైసమ్మ తల్లి దేవత**

**జడ్చర్ల, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు శనివారం శ్రీ లలిత దేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పంచామృ తాభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక దంపతులు, గుండు చంద్రశేఖర్, గోనెల నరేష్ రాఘవేణి దంపతులు, భక్తులు రామారావు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**శాకాంబరీగా అమ్మవారి దర్శనం**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(జనం సాక్షి):** శక్తి పీఠం నారాయణపేట ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్న వరాత్రి బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు 6వ రోజు శ్రీ శాకంభారీ దేవిగా దర్శనమిచ్చారు. ప్రముఖ తెలుగు సీరియల్ నటి కుమారి పూజిత రెడ్డి టీచర్ పావని ప్యారసాని నవీన్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. శ్రీ శాకంభారీ దేవికి అష్టోత్తర శతనామాలతో పూజిం చారు. పూజా క్రతువులు శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు, ప్రముఖ కృష్ణ యజుర్వేద స్మార్త పండి తులైన బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్ని హోత్రి మార్గదర్శనములో జరిగాయి. అనంతరం అన్నదానం నిర్వహించారు.

**ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి**

**- వంగ రాజేశ్వర్ రెడ్డి**



**నంగునూరు,సెప్టెంబర్ 27 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని శ్రీ దేవీ శరన్న వరాత్రోత్స వాలులో భాగంగా రాజగోపాలపేట, పాలమాకుల, బద్దిపడగ, దర్గపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గ దేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నయ్య మాట్లాడారు.

**తిరుమల బ్రహ్మోత్సవాల్లో**

**హిమగిరి అకాడమీ కళాకారుల నృత్య వైభవం**

**సిద్దిపేట, సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**

తిరుమల బ్రహ్మోత్సవాలలో సిద్దిపేటకు చెందిన హిమగిరి డాన్స్ అకాడమీ కళాకారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. తిరుమల తిరుపతి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆ మహోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఉదయం స్వామివారు కల్పవృక్షవాహనంపై మాడవీధులలో భక్తులకు అలంకార దర్శనమిచ్చారు. భక్తులు "గోవింద గోవింద" నినాదాలతో మార్మోగిన ఆ వేళలో తిరుమల వాతావరణం భక్తిశ్రద్ధలతో నిండిపో యింది. ఈ సందర్భంలో తిరుపతి సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో అనేక ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ శైలిలో



అద్భుతమైన నృత్య, సంగీత కచేరీలు భక్తులను అలరించాయి. ఆ క్రమంలో సిద్దిపేటలోని హిమగిరి డాన్స్ అకాడమీకు చెందిన 21 మంది యువ కళాకారులు ప్రదర్శించిన నృత్య కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది. భారతీయ సాంప్రదాయ నృత్య వైభవాన్ని ప్రతిబింబించే ఈ నృత్యాలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. స్వామి సన్నిధిలో నృత్యం చేయడం తమకు దివ్యానుభూతిని కలిగించిందని కళాకారులు తెలిపారు. ఈ ప్రదర్శనకు అవసరమైన సంగీత సహకారం అందించిన కళాశాల ప్రిన్సిపాల్ ఉమా ముద్దుబాల , కృత్య గురువు శరత్ చంద్ర కు హిమగిరి డాన్స్ అకాడమీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అకాడమీ గురువులు సుజన యాదవ్, గోపి కళా ప్రదర్శన అనంతరం, పాల్గొన్న కళాకా రులందరికీ తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున తీర్థ ప్రసాదాలతో సత్కారం జరిగింది. హిమగిరి డాన్స్ అకాడమీ తరఫున భక్తులకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి దివ్య కార్యక్ర మాలలో పాల్గొనే అవకాశం రావాలని ఆకాంక్షించారు.

**శ్రీ మహాచండీ దేవి అలంకారంలో వాసవి మాత**


**మల్దకల్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి)**



మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం అమ్మవారిని శ్రీ మహచండిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ ,రవి చైతన్య,ప్రద్యుమ్నులు విశేష పూజలు,చండీహోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు,పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా భవానీమాత**

**నారాయణపేట సెప్టెంబర్27 (జనం సాక్షి):**



నారాయణపేట మండలం, సింగారం గ్రామంలోని శ్రీగిరీ పీఠంపైన కొలువైన భవానీ మాత ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన భవానీమాత అమ్మవారు.

**లలిత త్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**మల్దకల్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** దసరా నవరాత్రి ఉత్సవాలుమల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శనివారం అమ్మవారిని శ్రీ లలిత త్రిపుర సుందరిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు శ్రవణ్ విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించి పరమాన్నం నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన, మంగళ హారతులు చేశారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు నిర్వహించారు. పద్మశాలి మహిళా మణులు, పిల్లలు భక్తులు పాల్గొన్నారు.



## అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి : బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మంగళపర్తి సందీప్

**కౌడిపల్లి సెప్టెంబర్ 27,(జనంసాక్షి)**

మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో శనివారం రోజు హనుమాన్ ఆలయం వద్ద దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని ఆరవ రోజు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, హాజరై అమ్మవారిని దర్శించుకుని యూత్ సభ్యుల ఆధ్వర్యంలో దుర్గామాతకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కౌడిపల్లి గ్రామంలో గత ఏడు సంవత్సరాలుగా ప్రతి ఏటా విగ్రహాన్ని అందిస్తున్న బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మంగళ్పర్తి సందీప్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం కౌడిపల్లి లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో లంబడి లాల్య కూతురు పెళ్లికి హాజరయ్యి ఇవ్వవధువు వరులను ఆశీర్వదించారు. మహమ్మద్ నగర్ గ్రామంలో నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. మాజీ సి డి సి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మంగళపర్తి సందీప్, పోల నవీన్,బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్





రామా గౌడ్, మహమ్మద్ నగర్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, నాగ్సన్ పల్లి మాజీ సర్పంచ్ ఎల్లం, తిమ్మాపూర్ మాజీ ఎంపిటిసి కిషోర్, రవి సాగర్, రైలాపూర్ రామ్ రెడ్డి, ఆంజనేయులు, కుదుబోదిన్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు**



**వెల్దండ సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :**

వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఐదో రోజు లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు పూరి వజ్రలింగం, భాగ్యలక్ష్మి, పూరి అనిల్ కుమార్ లక్ష్మి దంపతులు పూజలు నిర్వహించారు మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిక్కుమండ్ల శ్రీనివాస్‌లు పూజలు నిర్వహించిన దంపతుల ను శాలువలతో సన్మానించారు ఆర్యవైశ్య సంఘం నాయకులు పూరి రమేష్, జూలూరు కుమారస్వామి, జూలూరి బాలస్వామి, ఆలంపల్లి కృష్ణ, సంతోష్ శ్రీకాంత్ తోపాటు మహిళలు భక్తులు జ్యోతి వర్షని తేజస్విని లక్ష్మి సరిత సక్కుబాయి వాణి పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

**నాగర్ కర్నూల్ ఎస్పీ ప్రత్యేక పూజలు**



**నాగర్ కర్నూల్సె, ప్టెంబర్ 27(జనంసాక్షి):** కుటుంబ సమేతంగా తుల్జా భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తుల్జా భవాని అమ్మవారికి ఎస్పీ వైభవ్ గైక్వాడ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలు అందరికీ ఉండాలని జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దసరా పండుగ ఆనందం జరు పుకోవాలని కోరారు. సీఐ అశోక్ రెడ్డి, ఎస్ ఐ గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు నవీన్ హాదేకర్ మాట్లాడుతూ, ఎస్పీ కుటుంబ సమేతంగా అమ్మ వారి దర్శనానికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కమిటీ సభ్యులు సతీష్, సంతోష్ , రాఘవ, రమేష్ జి, శ్రీనివాసులు, అభిలాష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

**అంజన్న క్షేత్రంలో భక్తుల పూజలు**



**శివ్వంపేట సెప్టెంబర్ 27 జనంసాక్షి:** శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి స్వామివారినీ వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శనివారం దేవాలయంలో స్వామివారికీ దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రుల దేవాదత్తు శర్మ, పూజారులు చరణ్ శర్మ, శ్రీవాత్సవ శర్మ సిబ్బంది, రామకృష్ణ ఉన్నారు.

**వైభవంగా .. కుంకుమార్చన**

**పాపన్నపేట,సెప్టెంబర్ 27 (జనంసాక్షి):**

మండల కేంద్రం పాపన్నపేటలో నీలాగైనీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అర్చకులు నవీన్ శర్మ, యువసేన యూత్ సభ్యులు ఉన్నారు.





పోటీ ప్రపంచంలో నిలబడాలంటే...

# సాంకేతిక నైపుణ్యం అవసరం

• మంత్రి దామోదర్ రాజనర్సింహ • సంగారెడ్డిలో ఏటీసీ సెంటర్‌ను ప్రారంభం








**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27(జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అన్ని జిల్లాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లను ప్రారంభిస్తున్న దని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డి లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఎస్పీ పరితోష్ పంకజ్ లతో కలిసి ప్రారంభించారు. సంగారెడ్డి ఐటి ఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రం ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మన పిల్లలు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యవసరమని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక నైపుణ్యం ఉంటుందని దాన్ని గుర్తించి దిశా నిర్దేశ్యం చేస్తే భవిష్యత్తులో ఆ పిల్లలు ధైర్యంగా స్వయంకృషితో ఎదగగలరు అని మంత్రి అన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులు, యువకుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నది అన్నారు. సంగారెడ్డి ఐటిఐ సుమారు పది ఎకరాల విస్తీర్ణంలో 1963లో ప్రారంభించబడిందన్నారు. 63 సంవత్సరాల చరిత్ర కలిగిన ఐటిఐగా సంగారెడ్డి ఐటిఐ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన ఎంతోమంది బిహెచ్ఇఎల్, ఓడిఎఫ్, బీడీఎల్ లాంటి జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు పొందారన్నారు. జిల్లాలో మూడు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి, పటాన్చెరు, హత్నూర ఐటిఐ లలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఏటిసి కేంద్రం ఏర్పాటుకు సుమారు 40 కోట్ల రూపాయలను అధునాతన పరికరాలకు కొనుగోలు కోసం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహాయకారంతో ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా సాంకేతిక రంగంలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలన్నట్లు తెలిపారు రాబోయే రోజుల్లో ఈ కేంద్రాలు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను నేర్పి పోటీ ప్రపంచంలో విజయవంతంగా ఉపాధి పొందేందుకు సహాయపడతాయి అన్నారు.

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు ఈ సెంటర్ ద్వారా కొత్త టెక్నాలజీలను నేర్చుకొని భవిష్యత్తులో స్వయంకృషితో ధైర్యంగా ముందుకు వెళ్తారన్న విశ్వాసాన్ని జిల్లా కలెక్టర్ వ్యక్తం చేశారు. ట్రైనింగ్ కేంద్రంలో ఫ్యూచర్ జాబ్స్‌కు కావాల్సిన కొత్త టెక్నాలజీలు, స్కిల్స్‌పై శిక్షణ అందిస్తు న్నారు. గతంలో అడ్మిషన్ల లో సీట్లు నింపడం కష్టమయ్యేది, ఈసారి 172 సీట్లు ఓపెన్ చేసి నందున 380 మంది కొత్త అడ్మిషన్స్ పూర్తి అ య్యాయి. ఇప్పుడు ఏటీసీలో శిక్షణ పొందుతున్న ప్రతి విద్యార్థికి భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులు కళాశాలకు 100% హాజరు కావడానికి కృషి చేయాలని, విద్యార్థులు తమ సందేహాలను ఉపాధ్యాయుల నుండి స్పష్టంగా తెలుసుకుని, సహజంగా ఆచరించాలని సూచించారు. జిల్లాలో 4 వేలకు కి పైగా ఇండస్ట్రీస్ ఉన్నందున, ఈ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులు ఆ ఇండస్ట్రీస్‌లో ప్లేస్‌మెంట్స్ పొందే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు .

టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను అమలుచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత 35 వేల ఉద్యోగాలు కల్పించడం గర్వకారణమని ఆమె తెలిపారు. రాష్ట్రంలో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం గర్వించదగ్గ విషయం అని చెప్పారు. విద్యార్థులు సాంకేతిక నైపు ణ్యాన్ని పెంపొందించుకోవాలని, జహీరాబాద్ నిమ్స్ లో స్థానికులకు ప్రత్యేక అవకాశం కల్పిం చడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని టీజీఐ ఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, అదనపు లేబర్ కమిషనర్ గంగాధర్, ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డిలు పాల్గొన్నారు.

# మెదక్ ఎస్బిఐ దొంగతనం కేసు త్వరితగతిన చేధన



**మెదక్, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):**
మెదక్ టౌన్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 08.08.2025 నాడు దొంగత నం ప్రయత్నం చేసిన నిందితులను, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో, సీఐ మహేష్ ప్రత్యేక బృందంతో కలిసి అతి తక్కువ సమయంలో పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును వేగంగా చేధించినందుకు గుర్తింపుగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట్ రీజినల్ మేనేజర్ మూర్తి, మెదక్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి, పోలీస్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. నిందితులను పట్టుకున్న బృందంలోని సిబ్బంది నిఖిల్, నర్సింలు, మల్లేశం, ఐటీ కోర్ సిబ్బంది వెంకట్, మహేందర్ గౌడ్‌లకు జిల్లా ఎస్పీ ప్రత్యేక గిఫ్టులు అందజేశారు. అలాగే రీజినల్ మేనేజర్ జిల్లా ఎస్పీ గారికి ఒక మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ "పోలీసుల అప్రమత్తత, కర్తవ్య నిబద్ధత వలననే ఈ కేసును తక్కువ సమయంలో చేధించగలిగాం. భవిష్యత్తులో కూడా ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమ త్తంగా ఉంటారు" అని అన్నారు. అదనపు ఎస్పీ మహేందర్ , డీఎస్పీలు డి. ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, జిల్లా సీఐలు, ఎస్ఐలు, ఎస్బిఐ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్

**మెదక్, సెప్టెంబరు 27 (జనం సాక్షి):**
నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. శనివారం హవేలి ఘనపురం మండల పరిధిలో నూతనంగా రూ 43 కోట్లతో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్ (ఏటిసి) ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాల కోసమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నాగరాజు టీజీఐఐసి జోన్ మేనేజర్ శ్రీవాణి ఏటీసీ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## మహోగ్ర.. గంగమ్మ - లక్ష క్యూసెక్కుల బీభత్సం



**పాపన్నపేట, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** సింగూరు జలాశయం నుంచి ఒక లక్షపై చిలుకు క్యూసెక్కుల నీరు వదలడంతో వరద నీరు బీభత్సం సృష్టించింది. మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ ధ్వజ స్తంభం వద్ద అమర్చిన రేకులు, లడ్డు,పులిహోర ప్రసాద విక్రయ కేంద్రంకు ఏర్పాటు చేసిన రేకులు శనివారం వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఎల్లాపూర్ వంతెన పై నుండి నీరు భారీ స్థాయిలో ప్రవహించడంతో మెదక్ - బొడ్మట్ పల్లి ప్రధాన రహదారిలో రాకపోకలు స్తంభించాయి. ఏడుపాయలలో వంతెన వద్ద సైతం రాకపోకలు నిలిచిపోయాయి. తహసీల్దార్ సతీష్ కుమార్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆ ప్రాంతాలను పరిశీలించారు. బారికేడ్లు ఏర్పాటు చేశారు. మంజీరా నది తీరా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్‌పై లఘు చిత్రం ప్రారంభం

- పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్య ఆచారి

**మానవపాడు, సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**
ఉండవెల్లి మండలంలోని కంచుపాడు రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద, తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనపై నిర్వహిస్తున్న బతుకమ్మ యంగ్ ఫిల్మ్ చాలెంజ్ మేకర్స్ ఛాలెంజ్ కు లఘు చిత్ర మొదటి సన్నివేశం శనివారం ప్రారంభించారు. లఘు చిత్ర రూపకల్పనకు పూర్తి సహకారం ఏవీఎం అగ్రి లైఫ్ సైన్స్ ఎండి లింగనవాయి సుధాకర్ సహకారం అందించగా,డైరెక్టర్ ఆనంద్, కెమెరా మెన్ నవీన్, సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కంచుపాడు రామయ్య అచారి, పుల్లన్న, షాలు, షార్ట్ ఫిలిం డైరెక్టర్ శేషు, తదితరులు పాల్గొన్నారు.



# జెడ్.పి.టి.సి, ఎం.పి.పి స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు





**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికల మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్‌లు ఖరారు చేయడం జరిగిందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పీ సీ.ఈ.ఓ ఎల్లయ్యలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మహిళా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని 21 జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాల కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, జనరల్ కటగిరీలలో మహిళా రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్యన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్లు, బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా బి.సి రిజర్వేషన్ కేటాయింపులు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని మొత్తం 21 జెడ్.పి.టి.సి స్థానాలకు గాను ఎస్.టిలకు 2 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 4 జెడ్.పీ.టీ.సి స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 9 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 4 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 6 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 3 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా జిల్లాలోని 21 ఎం.పీ.పీ స్థానాలకు గాను ఎస్.టిలకు 2 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 4 ఎం.పీ.పీ స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 9 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 4 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 6 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 3 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు.

**న్యాల్ కల్‌లో వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు**

**న్యాల్ కల్, సెప్టెంబర్ 27, (జనం సాక్షి) :** జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వులు మేరకు, మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో.. మండలంలో వార్డుల వారీగా మహిళ, పురుష రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు మండల ఎన్నికలాధికారి, ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక్షాధికారి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో.. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్, భాజపా, తదితర పార్టీ శ్రేణులతో సమావేశమై వార్డుల వారిగా రిజర్వేషన్లు ఖరారు చేసి ప్రకటించారు. మండలంలో 38 గ్రామ పంచాయతీల్లో 332 వార్డులకు గాను.. వార్డుల వారీగా పురుష, మహిళల రిజర్వేషన్లను ఖరారు చేశారు. జూలై 01 2025 గాను మండలంలో 48919 ఓటర్లు ఉన్నారని, అందున పురుష ఓటర్లు 24564, మహిళలు 24354 ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు. త్వరలోనే జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశం మేరకు గ్రామ పంచాయతీల సరిగా సర్పంచుల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నట్లు మండల ఎన్నికల అధికారి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ సౌజన్య, అధికార, వివక్ష పార్టీలకు చెందిన పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

**జీపీ వార్డుల రిజర్వేషన్ల ఖరారు**

**ఝరాసంగం,సెప్టెంబర్ 27(జనం సాక్షి):** ఝరాసంగం మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో గల వార్డుల రిజర్వేషన్లను అధికారులు లాటరీ పద్ధతిలో ఖరారు చేస్తూ ప్రకటించారు. మండలంలోని 33 గ్రామపంచాయతీలో 288 వార్డులు ఉండగా అందులో 100శాంతం ఎస్టీలు ఉన్న భోజ్యానాయక్ తండా,చిలేపల్లి గ్రామపంచాయతీల్లో ఏడేసి చొప్పున వార్డులు ఉండగా అందులో సగం వార్డులను మహిళలకు కేటాయించారు.మిగతా వార్డుల్లో 83 ఎస్సీలకు రిజర్వుడు చేసి అందులోని 43 వార్డులు మహిళలకు కేటాయించారు.అలాగే 128 వార్డుల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ అందులో 64 వార్డులను మహిళలకు కేటాయించారు.మిగతా 63 వార్డులను అన్ రిజర్వ్ చేస్తూ అందులోని 30 వార్డులు మహిళలకు కేటాయించారు.స్థానిక ఎంపీడీవో మంజుల తమ సిబ్బందితో కలిసి రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేశారు.

**స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు**

**- వీపనగండ్ల సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సీ జనరల్**

**వీపనగండ్ల,సెప్టెంబర్ 28 ( జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.వివరాల ప్రకారం వీపనగండ్ల మండల ఎంపీపీ బీసీ మహిళ, జడ్పిటిసి బీసీ జనరల్ కేటాయించినట్లు తెలిపారు. ఎంపీటీసీ స్థానాలకు వల్లభాపురం గ్రామానికి జనరల్ మహిళ, బొల్లారం ఎస్టీ జనరల్, సంగినేనిపల్లి జనరల్, తూముకుంట జనరల్, వీపనగండ్ల ఎస్సీ, కల్వరాల బిసి మహిళ, గోవర్ధనగిరి బీసీ జనరల్, పుల్గర్ చర్ల బీసీ జనరల్ రిజర్వేషన్లు కేటాయించారు. గ్రామ పంచాయతీ లకు సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థుల రిజర్వేషన్లు కేటాయించారు.

వీపనగండ్ల ఎస్సీ జనరల్, బొల్లారం, సంపత్ రావు పల్లి జనరల్, సంగినేనిపల్లి జనరల్ మహిళ, కల్వరాళ్ల ఎస్సీ మహిళ, గోవర్ధనగిరి, పుల్గర్ చర్ల, రంగవరం బీసీ జనరల్, వల్లభాపురం,గోపల్ దీన్నే బిసి మహిళ, కొర్లకుంట జనరల్ మహిళ, తూముకుంట, నాగర్ల బాండ తాండ ఎస్టి జనరల్, వల్లభాపురం తండా ఎస్టీ మహిళ గ రిజర్వేషన్లు కేటాయించారు.

## మెదక్ జిల్లా పరిషత్ ఛైర్మెన్ పదవి జనరల్‌కు

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** మెదక్ జిల్లా పరిషత్ ఛైర్మన్ జనరల్ కు రాగా, జిల్లాలోని 21 మండలాల జెడ్పిటిసి, ఎంపీపీల రిజర్వేషన్లు శనివారం ఖరారయ్యాయి. చిలిపిచేడ్ జెడ్పిటిసి, ఎంపీపీ ఎస్టీ మహిళ కు రిజర్వు కాగా, టేక్మాల్ జెడ్పిటిసి, ఎంపిపి ఎస్టీ జనరల్, మాసాయిపేట జడ్పిటిసి, ఎంపీపీ ఎస్సీ మహిళ, నార్సింగి జెడ్పిటిసి, ఎంపిపి ఎస్సీ జనరల్, అల్లాదుర్గ్ జెడ్పిటిసి ఎస్సీ జనరల్, ఎంపీపీ ఎస్సి మహిళ కు రిజర్వ్ అయ్యాయి. వెల్దుర్తి జెడ్పిటిసి ఎస్సి మహిళ, ఎంపీపీ ఎస్సీ జనరల్, కౌడిపల్లి జెడ్పిటిసి ఎస్సీ మహిళ, ఎంపీపీ ఎస్సి జనరల్, నర్సాపూర్ జెడ్పిటిసి బిసి జనరల్, ఎంపీపీ బిసి మహిళ, చేగుంట జడ్పిటిసి బిసి మహిళ, ఎంపీపీ బిసి జనరల్, పాపన్నపేట జడ్పిటిసి బీసీ జనరల్ , ఎంపీపీ బిసి మహిళ, మెదక్ జడ్పిటిసి, ఎంపీపీ బిసి జనరల్, శంకరంపేట-ఆర్ జెడ్పిటిసి బిసి జనరల్, ఎంపీపీ బిసి జనరల్, రేగోడ్ జెడ్పిటిసి బిసి మహిళ, ఎంపీపీ బిసి జనరల్, హావేళిఘణపూర్ జెడ్పిటిసి బిసి జనరల్, ఎంపీపీ బిసి మహిళ, శివ్వంపేట జెడ్పిటిసి, ఎంపీపీ బిసి మహిళ, శంకరంపేట-ఏ జెడ్పిటిసి, ఎంపీపీ ఓసి మహిళ, మనోహ రాబాద్ జెడ్పిటిసి గ ఓసి మహిళ, ఎంపీపీ ఓసీ జనరల్, తూప్రాన్ జెడ్పిటిసి, ఎంపీపీ ఓసి జనరల్, కొల్చారం జెడ్పిటిసి, ఎంపిపి ఓసి జనరల్, నిజాంపేట జెడ్పిటిసి, ఎంపీపీ ఓసి మహిళ, రామాయంపేట జెడ్పిటిసి ఓసి జనరల్, ఎంపీపీ ఓసి మహిళ కు రిజర్వ్ అయ్యాయి.

## గ్రామపంచాయతీ వార్డు సభ్యుల రిజర్వేషన్లను తీస్తున్న అధికారులు

**మల్దకల్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో 25 గ్రామపంచాయతీలు వార్డు సభ్యుల రిజర్వేషన్లను డిప్ ద్వారా అధికారులు డ్రా తీశారు.మొత్తం 242 వార్డులు ఉండగా మహిళా రిజర్వేషన్లనురాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో డిప్ తీశారు.ఎస్టి పురుషులకు6, ఎస్టీ మహిళలకు 5,ఎస్సీ పురుషులకు21,ఎస్సీ మహిళలకు15,బిసి పురుషుల కు60,బీసీ మహిళలకు49, ఇతరములు పురుషులకు48, మహిళలకు 28.మొత్తం పురుషులకు135, మహిళలకు 107 స్థానాలు రిజర్వేషన్ ఖరారు చేశారు. ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంపీఓ రాజశేఖర్,సూపర్డెంట్ పెద్ద నరసన్న, జూనియర్



అసిస్టెంట్ తిరుపతిరెడ్డి,బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మండలంలోని 25 గ్రామపంచాయతీ రిజర్వేషన్లు**

**మల్దకల్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి)**

మండలంలోని 25 గ్రామపంచాయతీ రిజర్వేషన్లను శనివారము అధికారులు ప్రకటించారు. గ్రామపంచాయతీ వారిగా మహిళలు రిజర్వేషన్లనుడిప్ ద్వారా తీశారు.పెద్ద తాండ ఎస్టీ జనరల్,అడవిరావులచెరువు ఎస్సీ జనరల్,మద్దెలబండ ఎస్సీ జనరల్,పాల్వాయి ఎస్సీ మహిళ,విఠలాపురంఎస్సీ మహిళ,ఎల్కూరు ఎస్సీ జనరల్, బిజ్వారం బీసీ మహిళ,చర్ల గార్లపాడు బీసీ జనరల్,దాసరిపల్లి బీసీ మహిళ,మల్దకల్ బిసి జనరల్, మల్లెందొడ్డి బీసీ మహిళ, మేకలసోంపల్లి బీసీ జనరల్, నేతువానీపల్లిబీసీ జనరల్, పావనంపల్లి బీసీ జనరల్, శేషంపల్లి బీసీ మహిళ, తాటికుంట బీసీ మహిళ, పెద్దోడి మహిళా జనరల్, మంగంపేట జనరల్, అమరవాయి జనరల్,నాగర్ దొడ్డి మహిళా జనరల్,నీలి పల్లి మహిళా జనరల్, పెద్దపల్లి మహిళా జనరల్,సద్దలోనిపల్లి మహిళా జనరల్,కుర్తిరావులచెరువు జనరల్,ఉలిగేపల్లి మహిళా జనరల్,రిజర్వేషన్లను రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ప్రకటించారు.రిజర్వేషన్లు ప్రకటించడంతో గ్రామాల్లోని రాజకీయ వేడి ఊపందుకుంది. రిజర్వేషన్ల కోసం ఎదురుచూసిన నేతలు ఎట్టకేలకు శనివారం అధికారులు ప్రకటించడంతో గ్రామాల్లోని తమ అనుకూలంగా రిజర్వేషన్ వచ్చిన గ్రామాల్లో నేతలు ఇప్పటినుండి కార్యకర్తలను మచుక చేసుకుంటున్నారు.

# సొంతగూటికి చేరిన గుండె నిర్మల విజేందర్ గౌడ్



**చారకొండ, సెప్టెంబర్ 27 (జనం సాక్షి) :** చారకొండ మండల మాజీ ఎంపీపీ, సర్పంచ్ గుండె నిర్మల విజేందర్ గౌడ్ దంపతులు కాంగ్రెస్ పార్టీ కి రాజీ నామా చేసి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమీక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ కండు వా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుండె విజేందర్ గౌడ్ మాట్లాడుతూ చారకొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోండి

**వీపనగండ్ల, సెప్టెంబర్ 28 (జనం సాక్షి )**

వీపనగండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఆధార్ కార్డుతో పాటు ఈ కేవైసీ చేయించి గ్రామ పంచాయతీలో సమర్పించాలని అన్నారు. ఈ కేవైసీ చేయించుకుంటేనే ఉపాధి హామీ కూలి డబ్బులు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరి అకౌంట్లో జమ అవుతాయని అన్నారు. జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఉపాధి హామీ కూలీలు తప్పకుండా ఈ కేవైసీ



చేయించుకోవాలని తెలిపారు.